క్లుప్తంగా

వైభవంగా సీతారామస్వామి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో సీతారామస్వామి

బోట్‌క్లబ్‌: స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామ స్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్ర మైన పునర్వసు సందర్భంగా స్వామివారి కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. వానపల్లి ఉదయ భావన్నారాయణాచార్యులు ఆధ్వర్యంలో ఈ కల్యాణం కనుల వైకుంఠం జరిపించారు. కన్యాదానం, జీలకర్ర బెల్లం, తలంబ్రాలు వంటి ఘట్టాలు ఎంతో వీనులు విందుగా సాగాయి. కల్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ యర్రా వేంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



అయ్యప్పస్వామివారు

బోట్‌క్లబ్‌: స్థానిక పేర్రాజుపేటలోని ఎస్‌వీ సాయిబాబా గురుస్వామి పీఠంలో బుధవారం అయ్యప్పస్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం సహస్రనామ పూజ నిర్వహించారు. స్వామివారికి నూతన వస్త్రాలు, సుగంధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అయ్యప్పనామ స్మరణతో ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షపరులు ఈశ్వర్, వీరభద్రరావు, సతీష్ పాల్గొన్నారు.


బాలల హక్కులపై అవగాహన



రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

కాకినాడ రూరల్‌: పెద్దలకు ఉన్నట్టే బాలలకు కూడా కొన్ని ప్రత్యేక హక్కులు ఉంటాయని వాటిని కాపాడాలని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు కోరారు. బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో న్యాయవాది శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పరిశుద్ధమైన ఆహారం, నీరు, విద్యను పొందే హక్కులు ఉన్నాయన్నారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపకుండా పనికి పంపిస్తున్నారని ఇది నేరమని తెలియజేశారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు



కాకినాడ

ఆనంద్ సినిమాస్:	మట్కా, కంగువా, క, అప్పుడో ఇప్పుడో ఎప్పుడో
దేవీ స్క్రీన్స్:	మట్కా, కంగువా, అమరన్
పద్మప్రియ:	దేవర పార్ట్-1
శ్రీప్రియ:	మట్కా
సీఅండ్‌సీ-1:	క
సీఅండ్‌సీ-2:	అమరన్
సూర్య:	మట్కా
సూర్య:	అమరన్
లక్ష్మి:	గ్లాడియేటర్-2
సత్యగౌరి:	మట్కా
తిరుమల:	కంగువా

మొబైల్ స్పీడ్ బ్రేకర్లు

- రోడ్డుపైనే పశువుల సంచారం
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనచోదకులు



విద్యుత్‌నగర్ ఐడియల్ కళాశాల ప్రధాన రహదారి మధ్యలో తిష్ట వేసిన పశువులు

బోట్‌క్లబ్‌: ఒకటి కాదు రెండు కాదు పదులు సంఖ్యలో పశువులు రోడ్లపై నిత్యం సంచరిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వేళాపాళా లేకుండా నడిరోడ్డుపై అవి మకాం పెట్టడంతో నిత్యం వాహనదారులు ప్రమాదబారిన పడుతున్నారు. కాకినాడ నగరంలో సుమారు 5 లక్షల మందికి పైగా జనాభా నివశిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకూ వివిధ పనులపై అటూ ఇటూ ఆయా ప్రాంతాల్లో ప్రయాణిస్తుంటారు. స్మార్ట్‌సిటీ పుణ్యమాని రోడ్డు సక్రమంగా ఉన్న పశువులు కారణంగా హాయిగా వెళ్లే వీలు లేకుండా పోయింది. నిత్యం ఏదోక వీధిలో ఈ పశువులు మకాం వేయడం ప్రయాణికులు సైతం ప్రమాదాలు బారిన పడుతున్నారు. ప్రధాన కూడళ్లయిన భానుగుడి సెంటర్‌తోపాటు శివారు ప్రాంతాల్లో ఎల్‌బీనగర్, విద్యుత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఈ పశువులు సంచారం పెరుగుతునే ఉంది.

పొట్లాడుకోవడంతో..

రోడ్లపై ఉండే పశువులు అకస్మాత్తుగా వాటిలో అవే పోట్లాడుకోవడంతో అటుగా వెళ్లే వాహనదారులపై పడుతున్నాయి. దీంతో వారి వాహనాలు పాడవ్వడమే కాకుండా గాయాలపాలవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల విద్యుత్‌నగర్ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు కళాశాలకు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆవులు రోడ్డుకు అడ్డుగా పడుకున్నాయనుకొని వాటి పక్క నుంచి వెళుతుండగా అవి ఒక్కసారిగా పైకి గుంపులుగా లేవడంతో ఆ వాహనాన్ని ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు విద్యార్థులు రోడ్డుపై పడిపోయి గాయపడ్డారు. ఇలా నిత్యం ఇలా ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. బాధితుల సంఖ్య పెరుగుతోంది.

అధికారులు చెప్పినా..

రోడ్డుపైన పశువులు వదిలితే చర్యలు తప్పవని కార్పొరేషన్ అధికారులు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పశువుల యజమానుల్లో మాత్రం మార్పు రావడంలేదు. పశువులను పట్టుకొంటే మాత్రం ఈ సారి ఇలా జరగకుండా చూసుకుంటామని ఆ రోజుకు వారి పశువులు ఇంటికి తీసుకెళ్లి, తర్వాత మళ్లీ యథావిధిగా పశువులను రోడ్డుపైనే వదిలేస్తున్నారు. అధికారుల ఆదేశాలను పట్టించుకోవడంలేదు.

మొక్కలు తినేయడంతో..

కార్పొరేషన్ అధికారులతోపాటు, స్వచ్ఛంద సంస్థలు కాకినాడ నగరంలో భారీగా మొక్కలను పెంచుతుంటే పశువులు వాటిని తినేస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరుగుతున్న సమయంలో వాటిని తినేడంతో అవి చనిపోతున్నాయి. ప్రతి రోజులు ఏదొక ప్రాంతంలో ఇలా పశువులు మొక్కలు తింటూనే దర్శనమిస్తున్నాయి. ఇంటి సమీపంలో పెంచుకుంటున్న మొక్కలు సైతం ఇవి తినేస్తున్నాయి. అపార్టుమెంట్‌లలో సైతం చొరబడి మొక్కలను తినేయడంతో ఈ పశువులను ఏమీ చేయాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

నిత్యం ఇబ్బందే..



ప్రతి రోజు ఐడియల్ కళాశాలకు విద్యుత్‌నగర్ ప్రధాన రహదారిపై ప్రయాణిస్తుంటాం. ఒక్కొక్కసారి నాన్సీ స్ట్రీట్‌లో వెళుతుంటాను. ఈ రెండు రహదారుల్లోను ఏదొక ప్రాంత్రం తప్పని సరిగా పశువులు రోడ్డుపై కనిపిస్తునే ఉంటాయి. వీటితో చాలా ఇబ్బందిగా ఉంటోంది. ద్విచక్రవాహనంపై వెళ్లాలన్న భయంగా ఉంటోంది.

– కె. సాయి, విద్యార్థి

అధికారులు చర్యలు తీసుకోవాలి



నేను విద్యార్థులను నా ఆటోలో కళాశాలలకు తీసుకొని వెళుతుంటాను. నిత్యం ఏదొక రోడ్డుపై ఈ పశువులు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్కసారి రోడ్డుపై ఆటో కూడా వెళ్లే వీలు లేకుండా అడ్డుగా ఉంటున్నాయి. దీంతో వాటిని చెదరగొట్టి రోడ్డుపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

– టి. కృష్ణ, ఆటోడ్రైవర్



ఎల్‌బీనగర్ నుంచి జేఎన్‌టీయూకే వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఉన్న పశువులు

పాఠశాలల పనివేళలు మార్చొద్దు



పీఆర్‌టీయూ సమావేశంలో పాల్గొన్న నాయకులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ప్రస్తుతం ఉన్న పనివేళలు యాథావిధిగా ఉంచాలని, ఈ పని వేళలను ఇంకా పొడిగించవద్దంటూ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు చింతాడ ప్రదీప్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్‌టీయూ కార్యాలయంలో బుధవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. పాఠశాలల పనివేళలు పైలట్ ప్రాజెక్టుగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ పెంచి పైలట్ ప్రాజెక్టుగా కొన్ని జిల్లాలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, ఆ సమయం సరికాదన్నారు. అధిక సమయం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ నాయకులు ప్రదీప్‌కుమార్, నూకరాజు, ఏడుకొండలు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ మెంబర్

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలో ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ మెంబర్ ముచ్చ పద్మ బుధవారం రాత్రి ఆలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఈఓ భళ్ల నీలకంఠం, ఉత్సవాల ప్రత్యేకాధికారి కేవీ సూర్యనారాయణల ఆధ్వర్యంలో ఆలయ పండితులు స్వాగతం పలికారు. స్వామివారికి, అమ్మవారి పూజలు చేసిన అనంతరం ఆలయ పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈఓ స్వామి వారి ప్రసాదం, ఫొటోను అందజేశారు.

ఘనంగా ఆలయ శిఖర ప్రతిష్ఠ



సర్పవరంలో భావనారాయణ ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంలో దాతలు, భక్తులు



సర్పవరం ఆలయంలో శాంతి కల్యాణం చేస్తున్న పండితులు

కాకినాడ రూరల్‌: సర్పవరం గ్రామంలో ఉన్న రాజ్యలక్ష్మీ సమేత భావనారాయణ స్వామి ఆలయంపై శిఖర ప్రతిష్ఠను బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. గతంలో ఉన్న శిఖరం పాడవ్వడంతో దాని స్థానే దాతలు సమర్పించిన శిఖరాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఇందు కోసం మూడు రోజులుగా పూజ కార్యక్రమాల క్రతువును నిర్వహించారు. బుధవారం ఉదయం విశ్వక్సేన పూజ, రత్నన్యాసం అనంతరం 10.39 గంటలకు కళావాహన గోదర్శనం నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శత ఘటాభిషేకం బూరేలు(పూర్ణం) భక్తుల సహకారంతో పోశారు. చివరగా శాంతి కల్యాణం తదతర పూజలు చేసి ప్రసాద వితరణ చేశారు. ఆలయ శిఖర ప్రతిష్ఠ ఉత్సవానికి గ్రామస్తులతో పాటు భక్తులందరూ తరలివచ్చారు. నూతన కలశ దాత దంపతులు సాతులూరి గోపాల కృష్ణమాచార్యులు, శిఖర ప్రతిష్ఠకు పరంజిని దాతలు చెందవోలు శ్రీనివాసరావు, దుర్గావతి దంపతులు, యాగ నిర్వహణకు దాతలు శ్రీవెంకట రామగోపాల భావనారాయణ, విజయ రంగలక్ష్మి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి వెంకటాచార్యులు, బిక్కవోలు రామకిరణ్, వాడపల్లి పద్మనాభాచార్యులు, వాడపల్లి హరి వెంకట రమణాచార్యులు పూజా క్రతువు విజయవంతంగా జరిపించారు. ఆలయ ఈఓ మాచిరాజు లక్ష్మి నారాయణ, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కబ్జా యత్నానికి బ్రేక్



ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ప్రహరీ తొలగింపు

- ప్రహరీ తొలగించిన కార్పొరేషన్



ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ప్రహరీని పొక్లెయిన్‌తో తొలగిస్తున్న సిబ్బంది

కాకినాడ: టిడిపి నేతల భూ కబ్జాయత్నానికి నగర పాలక సంస్థ బ్రేక్ వేసింది. కాకినాడ ఏడో డివిజన్ రేచర్లపేట లక్ష్మీనారాయణ నగర్‌లో నగరపాలక సంస్థకు చెందిన స్థలాన్ని కబ్జా చేసే యత్నంలో అక్కడి టీడీపీ నేతలు ప్రహరీ నిర్మించారు. దీనిపై ఆ ప్రాంతానికి చెందిన వైఎస్సార్ సీపీ నేతలు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, నగరపాలక సంస్థ కమిషనర్ భావనకు ఫిర్యాదు చేశారు. విషయం కలెక్టర్ షన్మోహన్ దృష్టికి కూడా వెళ్లడంతో తక్షణమే పరిశీలించి ప్రహరీని తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల నేపథ్యంలో బుధవారం నగరపాలక సంస్థ అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి నిర్మించిన ప్రహరీని పొక్లెయిన్‌తో పూర్తిగా తొలగించారు. ఏసీపీ వరహాల బాబు పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రహరిని తొలగించారు. ఇందుకు సంబంధించి నివేదికను కలెక్టర్ కమిషనర్లకు అందజేశారు.

నేషనల్ హైవే కార్మికుల ధర్నా



ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ కార్మికులు

కాకినాడ సిటీ: బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ స్థానిక ఏడీబీ రోడ్డు అచ్చంపేట నుంచి యాంకరేజ్ పోర్టు వరకు జరుగుతున్న హైవే రోడ్డు నిర్మాణ పనుల కార్మికులు కాకినాడ ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ అచ్చంపేట నుంచి యాంకరేజ్ పోర్టు వరకూ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ గత 4 నెలల నుంచి వేతనాలు చెల్లించడంలేదన్నారు. వేతనాలు ఇవ్వాలని కార్మికులు కాంట్రాక్టర్‌ని అడుగుతుంటే మీరు జీతం అడిగారంటే మిమ్మల్ని కొట్టి పారేస్తాను, చంపేస్తాను అంటూ బెదిరిస్తున్నారన్నారు. మీరు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోండి అని రెండు రోజుల నుంచి భోజనం కూడా పెట్టడం లేదని ఇది చాలా దారుణమన్నారు. ఈ కార్మికులు మన కాకినాడ జిల్లాతో పాటు మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన వారన్నారు. పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం ఇక్కడికి వచ్చి పని చేస్తున్నారన్నారు. చేసిన పనికి కూడా వేతనాలు ఇవ్వకుండా బెదిరించడం ఎంత వరకు సమంజసమని వారు అన్నారు. తక్షణమే ఈ విషయమై జిల్లా అధికారులు కలుగజేసుకుని హావే రోడ్డు పనుల్లో పని చేసే కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులను బెదిరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే జీతాలు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి, శ్రీనివాస్, నాగేంద్రబాబు, నాయుడు, ఈశ్వర్, రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



కరపలో విజేతలతో ఉపాధ్యాయులు



బహుమతులు అందజేస్తున్న ఆర్జేడీ నాగమణి, హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్



వేళంగి లైబ్రరీలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రామపెద్దలు

కరప: విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కరప హైస్కూలు హెచ్‌ఎం కె.ఈశ్వరరావు సూచించారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయించి గ్రంథాలయానికి వచ్చి దిన పత్రికలు, జేకే తదితర పుస్తకాలను చదువుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్థానిక ఉప గ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ఆయన అందజేశారు. మాజీసర్పంచ్ పోలిశెట్టి తాతీలు, లైబ్రరీ రికార్డు అసిస్టెంట్ ఎన్‌వీఎస్ ఫణీంద్రకుమార్, ఉపాధ్యాయులు టి.శ్రీనివాస్, వీవీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వేళంగిలో

వేళంగి లైబ్రరీలో బుధవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెర్ల వీరయ్యచౌదరి, లయన్ డాక్టర్ బొండా వెంకన్నారావు మాట్లాడుతూ గ్రంథాలయాలకు వెళ్లడం విద్యార్థులకు నిత్యకృత్యంలో ఒక భాగం కావాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఎం.రాధాకృష్ణ, వై.ప్రభాకర్, కె.సత్తిబాబు, జి.కాశీ, ఎర్రా విక్రమ్ జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామారావు, గ్రామ కార్యదర్శి పి.వీరభద్రరావు, లైబ్రేరియన్ పాట్నీడి వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

బాలాజీచెరువు: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, త్యాగమూర్తుల ఫలితంగా నిర్మితమైనవే గ్రంథాలయాలని విద్యాశాఖ ఆర్జేడీ జి.నాగమణి పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయలో నిర్వహిస్తున్న వారోత్సవాలు ముగింపులో భాగంగా బుధవారం పాల్గొని మాట్లాడుతూ, సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో గ్రంథాలయాలు డిజిటలైజేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లు దూరంపెట్టి గ్రంథాలయాల పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. చిరిగిన చొక్కా అయిన తొడిగిన పర్వాలేదు కానీ మంచి పుస్తకం కొనుక్కోవాలని, మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానమన్నారు. భవిష్యత్తు తరాలకు వారధులను అందజేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి క్రమశిక్షణ, మంచి అలవాట్లు కలిగి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో ప్రతిభ చూపిన 63 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రసాద్, ఉప గ్రంథాలయాధికారి కిషోర్, శ్రావ్య, వీర్రాజు, అరుణ పాల్గొన్నారు. రామకృష్ణారావుపేట శాఖలో రామకృష్ణారావుపేట శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు ఉత్సవాల్లో ఉపాధ్యాయులు రామలక్ష్మి, ఎస్వీ రత్నమాస్టారు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమేష్, పాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన



కరప శివాలయంలో లక్ష బిల్వార్చన, హోమం చేస్తున్న పండితులు

కరప: స్థానిక పర్వత వర్ధినీదేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం లక్ష బిల్వార్చనను భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. అన్నవరం దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు చాగంటి సూరిబాబు ఆధ్వర్యంలో వేదపండితులు గంగాధరభట్ల సూర్యనారాయణమూర్తి, గాదావర్‌జ్యుల కొండయ్య సిద్ధాంతి తదితర 11 మంది రుత్విక్‌ల బృందం, అర్చకులు విలపర్తి శ్రీనివాస్ తదితరులు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్ర కార్తికమాసం శివకేశవులకు ప్రీతిపాత్రమైన హోమం, లక్ష బిల్వార్చన, కుంకుమ పూజ, అభిషేకాలు చేయడం వల్ల గ్రామం సస్యశ్యామలంగా ఉండి, మోక్షం లభిస్తుందని సూరిబాబు తెలిపారు. ముందుగా శివాలయంలో ఏకాదశవార రుద్రాభిషేకం, పూజలు, అమ్మవారికి లక్ష కుంకుమార్చన తదితర పూజకార్యక్రమాలు నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. కరప పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పాదగయ క్షేత్రంలో విశేష పూజలు

పిఠాపురం: పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక పాదగయ క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. కాకినాడ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తున్నారు. కార్తిక మాసోత్సవాల్లో భాగంగా పాదగయ పుణ్యక్షేత్రంలో కుక్కుటేశ్వరస్వామి వారికి బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం పండితులు స్వామి వారికి లక్షపత్రి పూజలు, అభిషేకాలు, మంత్రపుష్పాలు, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేయగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాదగయ పుష్కరిణిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కార్తిక దీపాలు వదిలారు.

మోదీ విధానాలకు నిరసనగా 26న ధర్నా



వివిధ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘీభావాన్ని ప్రకటిస్తున్న నాయకులు

కాకినాడ సిటీ: కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 26వతేదీ దేశవ్యాప్తం జిల్లా కేంద్రాల్లో ధర్నాలను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఉమ్మడి సదస్సు కచేరిపేట, టీచర్స్ హోమ్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జీ అధ్యక్షతన బుధవారం జరిగింది. వివిధ ప్రజా సంఘాల నాయకులను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పరెడ్డి, పప్పు ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోర్త రాజశేఖర్ మాట్లాడారు. మోదీ ప్రభుత్వ పదేళ్ల పరిపాలనాలో రైతుల ఆత్మహత్యలు రెట్టింపయ్యాయని, ఉపాధి దొరక్క అసంఘటితరంగ కార్మికుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రజల సమస్యలపై జిల్లా కేంద్రాల్లో ధర్నా చేస్తున్నామన్నారు. అందరూ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చెక్కల రాజ్‌కుమార్, తాళ్లూరి రాజు, గుబ్బల ఆదినారాయణ, గౌడుగు సత్యనారాయణ, కేఎస్ శ్రీనివాస్, చంద్రావతి, నర్ల ఈశ్వరి, నక్కెళ్ల శ్రీను, కామేశ్వరి, షేక్ పద్మ, పలివెల వీరబాబు, సత్యనారాయణ, కాళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10